

గజ్వేల్‌లో అధికారులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో పల్వాన్‌కుమార్

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

- జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పల్వాన్‌కుమార్

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

గజ్వేల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): వైద్యులు సమయపాలన పాటించాలని, విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారి పల్వాన్‌కుమార్ హెచ్చరించారు. గురువారం ఆంధ్రజ్యోతి దినపత్రిలో "డాక్టర్లు రారు.. మందులు ఉండవు" శీర్షిన కథనం ప్రచురితమైంది. ఈ క్రమంలో గజ్వేల్‌లోని ఐవోసీలోని డిప్యూటీ డీఎంహెచ్‌వో కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా గజ్వేల్ క్లస్టర్ పరిధిలోని వైద్యాధికారులకు జూమ్ మీటింగ్ ద్వారా వైద్య కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సమయ పాలన పాటించాలని, వైద్య సిబ్బందికి ఇచ్చిన టార్గెట్లను త్వరి తగతిన పూర్తి చేయాలన్నారు. ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట డిప్యూటీ డీఎంహెచ్‌వో శ్రీనివాస్, జిల్లా ప్రోగ్రాం అధికా రులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు

భరోసా కల్పించాలి

- సీపీ అనురాధ



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ అనురాధ

సిద్దిపేటక్రైం, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): పిల్లలు, మహిళల రక్షణకు మేమున్నామని భరోసా కల్పించాలని సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ అనురాధ షీటీం, భరోసా, స్నేహిత సిబ్బందికి సూచించారు. గురువారం ఆమె పోలీస్ కమిషనర్ కార్యాలయంలో షీ టీం, భరోసా, స్నేహిత సిబ్బంది నిర్వహి స్తున్న అవగాహన కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించి మాట్లా డారు. సిబ్బంది సమన్వయంతో విధులు నిర్వహించి మహి ళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయాలని చెప్పారు. సహాయం కోరి వచ్చే మహిళల, పిల్లల వివరాలను గోప్యంగా ఉంచాలని సూచించారు. సంబంధిత ఏసీపీలు వారినికి ఒకరోజు షీటీం నిర్వహిస్తున్న కార్యక్రమాలను పరిశీలించాలని సీపీ తెలిపారు. పిల్లలను సోషల్‌మీడియాకు దూరంగా ఉంచాలని సూచిం చారు. అమ్మాయిల విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలని, సంఘటన జరగకముందే కౌన్సెలింగ్ చేయడం చాలా ముఖ్య మని తెలిపారు. హాట్‌స్పాట్ పరిసర ప్రాంతాల్లో ఫిర్యాదుల బాక్సులు ఏర్పాటు చేయాలని మహిళా ఇన్‌స్పెక్టర్ దుర్గాకు సూచించారు. బస్టాండ్లు, పార్కులు, స్కూళ్లు, కాలేజీల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సీపీ తెలిపారు. సమావే శంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ దుర్గ, సిద్దిపేట, గజ్వేల్, హుస్నాబాద్, మూడుడివిజన్ల షీటీమ్ సిబ్బంది, సిద్ది పేట భరోసా సెంటర్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



సిద్దిపేట పట్టణ ఏరియల్ వ్యూ

మున్సిపాలిటీకి ఆదాయ వనరులైన ఆస్తిపన్నుపై సంబంధిత అధికారులు దృష్టిసారించారు. తమ నిర్మాణ పరిధి తక్కువ చూపించి తక్కువ మొత్తంలో ఆస్తిపన్ను చెల్లిస్తూ.. మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్న వారిపై అధికారులు కొరడా ఝుళిపిస్తున్నారు. సిద్దిపేట పట్టణంలో 36 వేలకు పైగా నివాస సముదాయాలున్నాయి. వాటి నుంచి ఆస్తి పన్ను రూపంలో యేటా రూ.15 కోట్లకు పైగా ఆదాయం వచ్చేది. నిర్మాణాలు పెరిగినా ఆస్తిపన్ను తక్కువగా వస్తుందని భావించిన అధికారులు షాపింగ్ కాంప్లెక్స్‌లు, పెద్ద పెద్ద బిల్డింగ్‌లపై ప్రత్యేక దృష్టిసారించారు. తగ్గేదేలే.. అన్నట్లుగా కొన్ని నిర్మాణాల పన్ను సవరించడంతో మున్సిపల్ ఆదాయం రూ. 17 కోట్లకు పెరిగింది. పట్టణ నలువైపులా పన్ను సవరించేందుకు చర్యలు చేపడుతున్నారు.

- సిద్దిపేట టౌన్, డిసెంబరు12 (ఆంధ్రజ్యోతి)

తగ్గేదేలే..

- సవరించిన ఆస్తిపన్నుతో మున్సిపల్‌కు పెరిగిన ఆదాయం
- రంగంలోకి సిద్దిపేట మున్సిపల్ అధికారులు
- బిల్డింగ్‌లు, షాపింగ్ కాంప్లెక్స్‌లు చెల్లిస్తున్న పన్నుపై ఆరా
- పట్టణం నలువైపులా సవరించేందుకు చర్యలు
- పరిధి తక్కువ చూపి పన్ను ఎగవేస్తున్న కొందరు..!

సిద్దిపేటలో మున్సిపల్ నుంచి అనుమతి తీసుకుని నిర్మాణాలు చేపట్టాక రెవెన్యూ అధికారులు ఇంటినంబర్‌ను కేటా యించి ఆ వివరాలను భువన్‌యాప్‌లో నమోదు చేస్తు న్నారు. ఆ తర్వాత మున్సి పల్ అధికారులు సూచిం చిన నిబంధనల మేరకు భవన యజమానులు ఆస్తిపన్ను చెల్లిస్తున్నారు. అయితే, ఇంత వరకు బాగానే ఉన్నా.. కొన్నినె లల తర్వాత మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమ తులు లేకుండా కొందరు యజమానులు భవనా లపై శ్లాబ్‌లను నిర్మిస్తు న్నారు. వార్డు అధికా రులు, మున్సిపల్ అధికా రుల పర్యవేక్షణ లేకపోవ డంతో పలువురు భవన యజమానులు ముం దుగా ఇచ్చిన అనుమతు లకు మించి నిర్మాణాలను చేపడుతూ మున్సిపల్ ఆదాయానికి గండి కొడుతున్నారు.



సిద్దిపేట పట్టణంలో ఓ బిల్డింగ్‌ను కొలుస్తున్న మున్సిపల్ అధికారులు

పట్టణంలో 36,006 ఇళ్లు, భవనాలు

సిద్దిపేట జిల్లా కేంద్రంగా మారడంతో పాటు పట్టణ విస్తీర్ణం పెరగడంతో చాలామంది భూ యజమానులు ఇళ్ల నిర్మాణానికి ఉత్సాహం చూపుతున్నారు. ఇప్పటివరకు సిద్దిపే టలో 36,006 ఇళ్లు, భవనాలు నిర్మించినట్లు మున్సిపల్ అధి కారులు వెల్లడించారు. మరికొన్ని నిర్మాణ దశలో ఉండ టంతో ఇంటినంబర్ కేటాయించలేదు. రాబోయే రోజుల్లో ఇళ్ల సంఖ్య మరింత పెరగనున్నది. పట్టణంలోని నలువై పులా ఉన్న ప్రధాన రహదారుల్లో ఉన్న ఖాళీస్థలాల్లో, కొందరు తమ ఇళ్లను కూలగొట్టి పెద్దపెద్ద షాపింగ్ కాంప్లె క్సులను నిర్మిస్తుండగా, మరికొందరు అపార్ట్‌మెంట్‌లను కడుతున్నారు.

రూ. 1.81 కోట్లకు పైగా పెరిగిన ఆదాయం

సిద్దిపేటలో 36వేలకు పైగా ఉన్న భవనాలు, ఇళ్లు, దుకాణ సముదాయాల నుంచి మున్సిపల్‌కు యేటా రూ.15,71,98, 580 ఆస్తిపన్ను ఆదాయం వస్తున్నది. ఇటీ వల అధికారులు సవరించిన ఆస్తిపన్నుతో కలిపి రూ.17,53,14,000కు పెరిగింది. పట్టణంలోని 246 దుకాణ సముదాయాలు, కాంప్లెక్స్‌ల పన్ను సవరిస్తే దాదాపు రూ.1,81,15,420లు మున్సిపల్‌కు ఆదాయం పెరిగింది. పట్ట ణంలోని నలువైపులా నిర్మించిన వాటిని అధికారులు సవ రిస్తే మరింతగా పెరిగే అవకాశమున్నట్లు అధికారులు

మిగతా 8వ పేజీలో...

న్యూస్ బాక్స్

ఇండస్ట్రియల్ పార్కుకు భూములు ఇవ్వం

- సర్వేను అడ్డుకున్న రైతులు

అక్కన్నపేట, డిసెంబరు12 (ఆంధ్రజ్యోతి) :అక్కన్నపేట మండలం చౌటపల్లి స్టేజి వద్ద నిర్మించే ఇండస్ట్రియల్ పార్కుకు తమ భూములు ఇవ్వబోమంటూ సర్వే చేసేందుకు వచ్చిన రెవెన్యూ అధికారు లను గురువారం రైతులు అడ్డుకున్నారు. సర్వేనంబర్ 312లో ఉన్న 85.13 ఎకరాల అసైన్డ్‌భూములను 140 మంది రైతులకు ప్రభుత్వం ఇచ్చిందని, ఆభూముల్లో సాగు చేసుకుంటూ కుటుంబాలను పోషించు కుంటున్నామని తెలిపారు. ఇప్పుడు ప్రభుత్వం తమ భూముల్లో ఇండస్ట్రి యల్ పార్కు ఏర్పాటుకు అధికారులు సర్వే చేస్తున్నట్లు వాపోయారు. బలవం తంగా భూములను లాక్కుంటే తమకు చావే శరణ్యమని హెచ్చరించారు. సర్వే అధికారులను అడ్డుకున్న విషయం తెలు సుకున్న తహసీల్దార్ అనంతరెడ్డి రైతుల వద్దకు వెళ్లి మాట్లాడారు. సర్వేనంబర్ 312లో అసైన్‌మెంట్ భూమిలో ఎవరె వరు ఉన్నారు..? ఎవరు అమ్ముకున్నారు.. ? ఎవరు మోక మీద ఉన్నారు? పట్టాలు ఎవరికి ఉన్నాయి..? మోక మీద ఉండి పట్టాలేని వారు ఎవరు? అనేది తేల్చేందు కే సర్వే చేస్తున్నట్లు చెప్పారు. ఈ సర్వే ఇండస్ట్రియల్ పార్కు కోసం కాదని ఆయన వివరించడంతో రైతులు శాంతిం చి సర్వేకు సహకరించారు.

దమ్మక్కపల్లిలో కొండచిలువ కలకలం



కొండపాక, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కొండపాక మండలం దమ్మక్క పల్లిలో గురువారం కొండచిలువ కల కలం సృష్టించింది. గ్రామానికి చెందిన మల్లయ్య తన పొలాన్ని చదును చేస్తుండగా కొండచి లువ కనబడింది. అప్రమత్తమైన అతను దానిని కర్రతో కొట్టిచంపాడు. కొండపాక, మర్పడగ శివారుల్లో కొండచిలువలు ఎక్కువగా కనిపిస్తుండడంతో ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు.

విద్యార్థులు నష్టపోకుండా చర్యలు

- సమ్మెలో సమగ్ర శిక్షా ఉద్యోగులు
- విద్యాబోధన చేస్తున్న ఎంఈవోలు



కొండపాక కేజీబీవీలో బోధన చేస్తున్న ఎంఈవో

8

మహాత్ముడి విగ్రహానికి..చోటుదొరికేనా?

- చేర్యాలకు ల్యాండ్‌మార్క్
- ధర్నాలు, ఆందోళనలకు గాంధీ చౌకే వేదిక
- రహదారి విస్తరణ కారణంగా విగ్రహం తొలగింపు



గాంధీ విగ్రహాన్ని తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

8

కూరగాయల హబ్.. ఏమాయే..!

- ఆగమేఘాలపై భూసేకరణ.. తరువాత నిర్లక్ష్యం
- మూడేళ్లుగా ముందుకు సాగని పనులు



కూరగాయల హబ్‌కు సేకరించిన భూమి

7

హాస్టల్ విద్యార్థులు కడుపునిండా తింటలేరు

- సీఎంకు అన్నం పెట్టే వారికి దండం పెట్టి చెబుతున్నా విద్యార్థుల మెస్‌చార్జీల బిల్లులు విడుదల చేయాలని చెప్పండి
- మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు

సిద్దిపేటకల్చరల్, డిసెంబరు12 (ఆంధ్రజ్యోతి): సీఎం రేవంత్‌రెడ్డికి అన్నంపెట్టే వారికి దండం పెట్టి చెబు తున్న గురుకులాలు, హాస్టల్‌లో ఉండే విద్యార్థులు కడు పునిండా అన్నం తింటలేరని చెప్పాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు సూచించారు. మెస్‌చార్జీలు రాక పోవడంతో విద్యార్థులు కడుపునిండా తినడం లేద న్నారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని బాలుర సమీకృత వసతి గృహాన్ని గురువారం హరీశ్‌రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. హాస్టల్‌లో ఉన్న సమస్యల గురించి విద్యార్థులను, వార్డెన్‌ను, సిబ్బందిని అడిగి తెలుసుకు న్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. హరీశ్‌రావుకు మినరల్‌వాటర్ బాటిల్ అందివ్వ బోయిన సిబ్బందిని వద్దని చెప్పి విద్యార్థులకు ఇచ్చే నీటినే ఇవ్వాలని అక్కడి ఆ నీళ్లనే తాగారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల ఆయన మాట్లాడారు. హాస్ట ల్స్‌కు గ్రీన్‌ఛానల్ ద్వారా డబ్బులు చెల్లిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు గొప్పలు చెబుతున్నారని, కానీ జూన్ నుంచి బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆరోపించారు. ఈ ఒక్క సమీకృత హాస్టల్‌కే రూ.9 లక్షల 50వేల మెస్‌చా ర్జీల పెండింగ్ బిల్లులు రావాలన్నారు. వార్డెన్‌లు అప్పులు తెచ్చి విద్యార్థుల కడుపు నింపుతున్నారని అన్నారు. విజయోత్సవాల పేరుతో రూ.వేలకోట్ల ప్రజా ధనం వృథా చేశారని దుయ్యబట్టారు. వికారాబాద్ జిల్లా తాండూర్‌లో ఫుడ్ పాయి జన్ వల్ల ఆసుపత్రి పాలైన విద్యార్థునులను పరామర్శించడా నికి వెళ్తున్న మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, సత్యవతి రాథోడ్ ను అడ్డుకోవటం దుర్మార్గ మని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులకు టవల్స్, ప్లేట్స్ రావటం లేదని చెబుతున్నారని ఇలాంటి సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశా రు. బీఆర్ఎస్ హయాంలో నాణ్య మైన భోజనం అందించామని గుర్తుచేశారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న హరీశ్ రావు



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న హరీశ్‌రావు

మళ్లీ గజగజ..

- మెదక్ జిల్లాలో సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు
- అత్యల్పంగా శివ్వంపేటలో 9.4 డిగ్రీల సెల్సీయస్‌గా నమోదు



మెదక్ అర్బన్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఉమ్మడి మెదక్ జిల్లాలో మళ్లీ చలి తీవ్రత పెరిగింది. మొన్నటి వరకు 20 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. ఉమ్మడి జిల్లాలో అక్కడక్కడ మోస్తరు వర్షాలు సైతం కురియడంతో శీతలగాలులు తగ్గి, చలి ప్రభావం కని పించలేదు. రెండు రోజులుగా ఉష్ణోగ్ర తలు 9 డిగ్రీలకు పడిపోయింది. దీంతో ప్రజలు గజగజ వణుకుతున్నారు. ఉమ్మడి మెదక్ జిల్లాలో కనిష్ఠ ఉష్ణోగ్ర తలు సింగిల్ డిజిట్‌కు పడిపోయాయి. గడిచిన 24 గంటల్లో మెదక్ జిల్లా శివ్వంపేటలో 9.4 డిగ్రీల సెల్సీయస్‌గా నమోదైంది. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో 9.5, నల్లవల్లిలో 9.7, కంగ్టిలో 9.8, సిద్ది పేట జిల్లా పోతారెడ్డిపేటలో 10.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోద య్యాయి. జనవరిలో చలి మరింత విజృంభిస్తుందని వాతావరణ శాఖ అంచనా వేస్తోంది. ఉమ్మడి మెదక్ జిల్లాకు ఆరెంజ్ అలర్ట్‌ను జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.



వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచనలిస్తున్న దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, పక్కన కలెక్టర్ మనుచౌదరి

బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించాలి

- మంత్రి కొండా సురేఖ
- కొమురవెల్లి మల్లన్న కల్యాణం, బ్రహ్మోత్సవాలపై జిల్లా అధికారులతో సమీక్షా సమావేశం

చేర్యాల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : కొమురవెల్లి మల్లికార్జున స్వామి కల్యాణం, బ్రహ్మోత్సవాలను తెలంగాణ ఆధ్యాత్మిక సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా వైభవోపేతంగా నిర్వ హించాలని అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి కొండా సురేఖ అధికారులను ఆదేశించారు. మల్లన్న ఆల యంలో ఈ నెల 29న జరగనున్న కల్యాణంతో మూడునెలల పాటు బ్రహ్మోత్సవాలు ప్రారంభంకానున్నాయి. అయితే, ఏర్పాట్లు, భక్తుల మౌలిక వసతుల కల్పనపై సమీక్షా సమావేశం నిర్వహిం చని విషయాన్ని ఇటీవల 'ఆంధ్రజ్యోతి' 'బ్రహ్మోత్సవాలపై సమీక్ష ఏదీ..? 20 రోజుల్లో మల్లన్న కళ్యాణం.' శీర్షికన ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఈ విషయమై గురువారం సెక్రటేరియట్‌లో మంత్రి సురేఖ జిల్లా అధికారులకు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా పలు సూచనలు చేశారు. గతేడాది కంటే ఈసారి స్వామివారి కల్యాణం వైభవోపేతంగా నిర్వహించాలన్నారు. భక్తులకు ఇబ్బం దులు తలెత్తకుండా అన్నిశాఖలూ సమన్వయంతో వ్యవహరిం చేలా చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. జనవరి 19 నుంచి మార్చి 24 వరకు 10 వారాలపాటు జాతరకు తరలివచ్చే భక్తుల సౌక ర్యార్థం ఏర్పాట్లు చేయాలని పోలీస్, విద్యుత్, వైద్యారోగ్యం, ఆర్టీసీ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, ఆర్అం డ్‌బీ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. ప్రసాదం తయారీలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని తెలిపారు. జాతర సమయంలో ప్రతీరోజూ సాయంత్రంవేళల్లో కళా బృందా లతో ఒగ్గుకథ వంటి జానపద కళారూపాలను ప్రదర్శించేలా సాంస్కృతిక శాఖకు ఆదేశాలివ్వాలని కలెక్టర్‌కు మంత్రి సూచిం చారు. జాతర సమయానికి వేసవికాలం రానుండటంతో భక్తుల సౌకర్యార్థం చలువ పందిళ్లు, నడిచే మార్గాల్లో మ్యాట్లు, వృద్ధులు, వికలాంగులు, గర్భిణులకు బ్యాటరీ వాహనాలు తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్‌ను సంపూర్ణంగా నిషేధిం చాలని ఆదేశించారు. ఆలయ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులు, అమ్మవార్లు బలిజమేడలమ్మ, గొల్ల కేతమ్మకు కిరీటాల తయారీ పనులపై ఆరాతీశారు. నిత్యం స్వామివారికి అలంకరించే పూలను పూజానంతరం పడేయకుండా అగర్ బత్తీలు తయారు చేసే సాంకేతికతను వాడుకుని ఆలయ అవసరాలకు వినియోగిం చుకోవాలని ఈవోకు సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గారిని మల్లన్న కల్యాణోత్సవానికి రావాల్సిందిగా దేవాదాయశాఖ ఉన్నతాధికారులతో కలిసి ఆహ్వానించనున్నట్లు మంత్రి తెలిపారు. అనంతరం రూ. 9.776 కోట్లు ఎస్డిఎఫ్ నిధులు, రూ. 36.18 కోట్ల దేవాదాయ శాఖ నిధులతో చేపడుతున్న కార్యక్రమాలను ఈవో బాలాజీశర్మ మంత్రి సురేఖకు వివరించారు. బీసీ, రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అధికారు లకు పలు సూచనలు చేశారు. సమీక్షా సమావేశంలో దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీధర్, సిద్దిపేట కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఉన్నతాధికారులు, సిద్దిపేట అడిష నల్ కలెక్టర్ (రెవెన్యూ) అబ్దుల్ హమీద్‌తో పాటు ప్రభుత్వ శాఖ లకు చెందిన జిల్లాస్థాయి అధికారులు పాల్గొన్నారు.

ఈసారైనా ప్రతిష్ఠించేనా?

- ప్రతిష్ఠాపనకు నోచని భద్రకాళి, వీరభద్రుడు, విజయగణపతి విగ్రహాలు
- రెండేళ్ల క్రితమే తేదీ ఖరారు.. విభేదాలతో నిలిచిన వైనం

6

రైతుల చూపు శనగ, మక్క వైపు..

ఝరాసంగం మండలంలో 4600 ఎకరాల్లో పంట

ఝరాసంగం, డిసెంబరు 12: దిగుబడులు రాక, ధర లేకపోవడంతో ఈసారి పత్తి పంట రైతులకు ఎంతగానో నష్టాన్ని మిగిలించింది. ఈ నష్టాల నుంచి గట్టెక్కాలనే ఆలోచనతో రైతులు శనగ, మక్కజొన్న పంటల వైపు చూస్తున్నారు. మండల కేంద్రమైన ఝరాసంగంతో కుప్పానగర్, మాచునూర్, బర్దీపూర్, బొరెగావ్, జీర్లపల్లి, ఏడాకులపల్లి, బోప్పన్‌పల్లి గ్రామాల్లో ఈ పంటలను పెద్ద ఎత్తున సాగు చేస్తున్నారు. సుమారు 4 వేల ఎకరాల్లో శనగ, 600 ఎకరాల్లో మక్కజొన్నను సాగు చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. సాగు చేసి 15 నుంచి 20 రోజులు కావడంతో మొలుక దశలో కనిపిస్తున్నాయి. శనగలు, మక్కలకు మార్కెట్‌లో గిట్టుబాటు ధర ఉండటంతో పాటు మండలంలోని వ్యవసాయ పరపతి సంఘంలో కొనుగోలు చేయడంతో రైతుల ఆశలన్నీ వీటిపైనే ఉన్నాయి.



బొరెగావ్ గ్రామ శివారులో సాగు చేసిన శనగ పంట



బర్దీపూర్ గ్రామ శివారులో సాగవుతున్న మక్కజొన్న



తోటబావి ప్రాంగణంలోని కల్యాణవేదిక ఆవరణలోని భద్రకాళి, వీరభద్రుడి ఆలయమండపాలు



బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా తోటబావి వద్ద భద్రకాళి, వీరభద్ర పళ్లెరం నిర్వహిస్తున్న వీరశైవార్చకులు

ఈసారైనా ప్రతిష్ఠించేనా?

- ప్రతిష్ఠాపనకు నోచని భద్రకాళి, వీరభద్రుడు, విజయగణపతి విగ్రహాలు
- రెండేళ్ల క్రితమే తేదీ ఖరారు.. విభేదాలతో నిలిచిన వైనం
- రెండు వారాల్లో స్వామి వారి కల్యాణం

చేర్యాల, డిసెంబరు 12 : కొమురవెల్లి మల్లికార్జునస్వామి ఆలయవర్గం నిర్లక్ష్యం కారణంగా రెండేళ్లుగా భద్రకాళి, వీరభద్రుడు, విజయగణపతి దేవతామూర్తుల విగ్రహాలు ప్రతిష్ఠాపనకు నోచుకోవడం లేదు. 2022 మే 12న ప్రతిష్ఠించేందుకు ఏర్పాట్లు చేసినప్పటికీ ఆలయవర్గాల మధ్య నెలకొన్న విభేదాల వల్ల అర్ధాంతరంగా నిలిపేశారు. మరో రెండువారాల్లో మల్లన్న కల్యాణం జరగనుండడంతో ఈ ఏడాది బ్రహ్మోత్సవాలకైనా ప్రతిష్ఠిస్తారా? లేదా అన్న విషయమై స్పష్టత లేకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఆలయంలో యేటా మూడు నెలలపాటు కొనసాగనున్న స్వామి వారి బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా అగ్నిగుండాలు నిర్వహిస్తారు. అందుకు సూచకంగా వీరభద్రుడు, భద్రకాళి అమ్మవారి పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుంది. గతంలో రాజగోపుర ఆవరణలో నిర్వహించినా, 2014 నుంచి తోటబావి ప్రాంగణంలోని కల్యాణ వేదికపై నిర్వహిస్తున్నారు. యేటా తాత్కాలికంగా నిర్వహిస్తుండటంతో ఆయా దేవతామూర్తుల విగ్రహాలను శాశ్వతంగా నెలకొల్పి పూజలు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆలయ తోటబావి ప్రాంగణంలో వేలాది రూపాయలు వెచ్చించి మండపాలను నిర్మించారు. అలాగే వాస్తురీత్యా అనుకూలత కోసం రాజగోపుర నైరుతిదిశ ఆవరణలో విజయ గణపతి మండప నిర్మాణాలను పూర్తిచేశారు. దేవతామూర్తుల విగ్రహాలను తీసుకొచ్చి ప్రతిష్ఠాపనకు చర్యలు తీసుకున్నారు. పాలకమండలి సమావేశంలోనూ తీర్మానం చేసి 2022, మే 12 నుంచి 14వతేదీ వరకు ప్రతిష్ఠాపన వేడుకలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. విగ్రహ ప్రతిష్ఠాపనకు సంబంధించి ముందస్తుగా రుత్విక్కులతో అలాగే స్థానిక నేతల అనుమతితో తేదీలు ఖరారు చేయకుండా హడావిడిగా ప్రకటించారు. కానీ ఆయా విషయాలలో అప్పటి పాలక వర్గం, ఆలయవర్గాల మధ్య పొసగకపోవడంతో వాయిదాపడింది. అప్పటి నుంచి రెండున్నరేళ్లుగా ఆయా దేవతామూర్తుల విగ్రహాలు గదికే పరిమితమై ప్రతిష్ఠానకు ఎదురుచూస్తున్నాయి. ఈ విషయమై ఆలయవర్గాలు ఆ ఊసెత్తకపోవడంతో నీలినీడలు కమ్ముకున్నాయి. ఇప్పటికైనా చొద్యంవీడి దేవతామూర్తుల విగ్రహ ప్రతిష్ఠ చేపట్టాలని మల్లన్న భక్తులు కోరుతున్నారు.



వాస్తుదోష నివారణకు ఆలయ రాజగోపుర ప్రాంగణంలోని విజయగణపతి మండపం

చైన్ స్నాచర్ అరెస్ట్

పటాన్‌చెరు, డిసెంబరు, 12(ఆంధ్రజ్యోతి): చైన్ స్నాచర్‌ను అరెస్ట్ చేసినట్లు గురువారం పోలీసులు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నారాయణ్‌ఖేడ్ పరిధిలోని నిజాంపేట మండలానికి చెందిన చెందిన బుద్ధం దత్తురాజు (24) జులాయిగా తిరుగుతూ పటాన్‌చెరు పరిసరాలలో దొంగతనాలకు పాల్పడుతున్నాడు. ఈ నెల 3న ఇంద్రేశం ప్రాంతానికి చెందిన గొల్ల భాగ్యమ్మ తన నాలుగేళ్ల కుమారుడిని స్కూల్ నుంచి ఇంటికి తీసుకెళ్తుండగా, వెనక నుంచి ఆమె మెడలోని బంగారు పుస్తెలతాడును లాక్కెళ్లాడు. ఈ మేరకు పటాన్‌చెరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. పటాన్‌చెరు డీఎస్పీ రవీందర్‌రెడ్డి ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయగా, సుమారు 150 కెమెరాలను పరిశీలించి నిందితుడిని గుర్తించారు. గురువారం ఉదయం మండల పరిధిలోని ఇస్నాపూర్‌లో అనుమానాస్పదంగా తిరుగుతున్న బుద్ధం దత్తురాజును అదుపులోకి తీసుకుని ప్రశ్నించగా నేరాన్ని ఒప్పుకున్నాడు. ఈ మేరకు అతడి నుంచి మూడు తులాల బంగారు పుస్తెలతాడు, బైక్‌ను స్వాధీనం చేసుకుని రిమాండ్‌కు తరలించారు.

ఘనంగా మహాపడి పూజ



అయ్యప్ప పడి పూజకు హాజరైన మంత్రులు, కాంగ్రెస్ శ్రేణులు

రామచంద్రాపురం, డిసెంబరు 12: తెల్లాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని ఈదులనాగులపల్లిలో గురువారం రాత్రి అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బాలగోని మల్లేశ్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన పూజలో రాష్ట్ర పర్యాటక, అబ్కారీ శాఖ మంత్రి జూపల్లి కృష్ణ రావు, బీసీ సంక్షేమ, రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, టీజీఐఐసీ ఛైర్మన్ నిర్మలా జగ్గారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు. వందలాది స్వాముల సంకీర్తనలు, అయ్యప్ప స్వామి నామస్మరణతో ఈదులనాగుల పల్లి మారుమోగింది. కార్యక్రమంలో నేతలు రాజు గౌడ్, మయూరి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఇన్‌చార్జి ట్రెజరీ అధికారికి పదోన్నతి

ఇన్‌చార్జిగా సత్యసోమేశ్వరరావు

మెదక్ అర్బన్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మెదక్ జిల్లా ఖజానా శాఖాధికారి సాయిలుకు పదోన్నతి లభించింది. 2021 నుంచి జిల్లాలో పని చేసిన ఆయన గురువారం తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల హైదారాబాద్ అసిస్టెంట్ సెక్రటరీ ఫైనాన్స్ అధికారిగా బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో నర్సాపూర్‌లో పని చేస్తున్న డీటీవో సత్యసోమేశ్వరరావు ఇన్‌చార్జి అధికారిగా బాధ్యతలు స్వీకరించారు. బదిలీపై వెళ్తున్న సాయిలు కలెక్టర్ రాహుల్‌రాజ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఉద్యోగ నిర్వహణలో సాయిలు క్రమశిక్షణకు ప్రతిరూపమని కలెక్టర్ కొనియాడారు.



కలెక్టర్ రాహుల్‌రాజ్‌కు పూలమొక్కను అందజేస్తున్న సాయిలు

అనుమానితులపై నిఘా ఉంచాలి

సంగారెడ్డి క్రైం, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): అనుమానితులు, కేడీలపై ప్రత్యేక నిఘా ఉంచాలని సంగారెడ్డి ఎస్పీ సీహెచ్ రూపేష్ ఆదేశించారు. వార్షిక తనిఖీలో భాగంగా సంగారెడ్డి డీఎస్పీ కార్యాలయాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. అనంతరం డీఎస్పీకి పలు సూచనలు చేశారు. దర్యాప్తులో మెలకువలను నిరంతరం ఎస్‌హెచ్‌వోలకు తెలియజేయాలన్నారు. చాలాకాలంగా పెండింగ్‌లో ఉన్న ఎన్‌బీడబ్ల్యూ ఛేదనలకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలన్నారు. వరకట్న మరణాల కేసులు, ఎస్సీఎస్టీ వంటి సున్నితమైన కేసులను విచారణ సమయంలో నూతన చట్టాలను అనుసరించాలన్నారు. నిజమైన నేరస్తులకు శిక్ష పడే విధంగా చూడాలన్నారు. జిల్లా కేంద్రంలో వీఐపీల తాకిడి ఎక్కువగా ఉంటుందని, ట్రాఫిక్ నిబంధనలు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాహన తనిఖీలు, నాకాబందీ వంటి స్పెషల్ డ్రైవ్‌లు చేపట్టి అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకోవడం నేరాలను నియంత్రణకు చొరవ చూపాలన్నారు. జిల్లాలో నిషేధిత గుట్కా, పాన్ మసాలా, సిగరెట్ అమ్మకాలు, అక్రమ గ్యాస్ రీఫిల్లింగ్, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై ఉక్కుపాదం మోపాలని సూచించారు. జిల్లా సరిహద్దుల్లో, హైవేలపై హై రెసెల్యూషన్ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, సీసీ కెమెరాల ప్రాధాన్యత పట్టణ ప్రజలకు వివరించాలని ఎస్పీ తెలిపారు. డీఎస్పీ సత్తయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



రికార్డులను పరిశీలిస్తున్న జిల్లా ఎస్పీ రూపేష్

క్రైం కార్నర్

గంజాయి కేసులో పురోగతి

● ముఠాలోని ఒకరి అరెస్ట్

రామాయంపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): రామాయంపేట బైపాస్‌లో అక్టోబరు 19న కారు బోల్తా పడి గంజాయి బయటపడ్డ కేసులో పురోగతి లభించింది. ఈ ఘటనలో 88 కేజీల గంజాయి పట్టుబడగా.. నిందితులు పరారీలో ఉన్నారు. ఈ మేరకు దర్యాప్తు ముమ్మరం చేసిన పోలీసులు ఉత్తర ప్రదేశ్ నోయిడా రాష్ట్రానికి చెందిన అమిత్‌కుమార్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా... మరికొందరి నిందితుల పేర్లు బయటపెట్టాడు. అనంతరం అతడిని మెదక్ కోర్టులో హాజరపరిచి కేసు నమోదు చేసినట్లు సీఐ వెంకటరాజా గౌడ్ గురువారం తెలిపారు.

ఏటీఎం కార్డు మార్చి.. రూ.80 వేలు చోరీ

రామాయంపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఏటీఎంలో డబ్బుల డ్రా కోసం వెళ్లిన వ్యక్తిని మోసం చేసి రూ.80 వేలు కాజేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. వివరాలు ఇలా ఉన్నాయి. రామయంపేట పట్టణానికి చెందిన శ్రీశైలం ఈ నెల 5న డబ్బులు డ్రా చేసేందుకు సిద్దిపేట చౌరస్తాలోని ఏటీఎంకు వెళ్లి అక్కడే ఉన్న ఓ వ్యక్తిని డ్రా చేయాలని కోరాడు. కొంత నగదు డ్రా చేసి ఇచ్చిన దుండగుడు మరోసారి ప్రయత్నించి రావటం లేదని.. శ్రీశైలం దృష్టి మరల్చి తన జేబులోని మరో ఏటీఎం కార్డును ఇచ్చాడు. రెండు రోజుల వ్యవధిలో రూ.40 వేల చొప్పున రెండుసార్లు డ్రా చేసుకున్నాడు. ఇది గమనించని శ్రీశైలం గురువారం బ్యాంకులో డబ్బుల డ్రా కోసం వెళ్లగా అసలు విషయం బయటపడటంతో పోలీసులను ఆశ్రయించాడు.

గుమ్మడిదలలో మరోసారి రెచ్చిపోయిన దొంగలు

● బంగారం, నగదు చోరీ

గుమ్మడిదల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : గుమ్మడిదల గ్రామంలో మరోసారి దొంగలు రెచ్చిపోయారు. కొన్ని రోజుల క్రితం ఓ వ్యక్తి ఇంట్లో పట్టపగలే చొరబడి బంగారం, నగదును దోచుకెళ్లిన దొంగలు.. బుధవారం మరోసారి చోరీకి పాల్పడ్డారు. వివరాలు ఇలా ఉన్నాయి. గుమ్మడిదల గ్రామానికి చెందిన పోచుగారి పాపిరెడ్డి బుధవారం ఉదయం ఇంటికి తాళం వేసి బంధువుల పెళ్లికి వెళ్లారు. ఇదే అదునుగా భావించిన దండగులు పట్టపగలే ఇంట్లోకి చొరబడి తొమ్మిదిన్నర తులాల బంగాం, రూ 90 వేలు తస్కరించారు. అనంతరం గోనె మధుసూదన్‌రెడ్డి ఇంట్లోకి ప్రవేశించడానికి ప్రయత్నించడంతో గమనించి ఇంటి యజమాని అరవడంతో అక్కడి నుంచి పరారయ్యారు. బుధవారం సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చిన పాపిరెడ్డిని దొంగతనం జరగడాన్ని గమనించి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ మహేశ్వర్ రెడ్డి గురువారం తెలిపారు.

వ్యక్తి అదృశ్యం


నర్సింహులు (ఫైల్)

తూప్రాన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): వ్యక్తి అదృశ్యమైన సంఘటన తూప్రాన్ మండలం మల్కాపూర్‌లో గురువారం సాయంత్రం చోటుచేసుకుంది. ఎస్ఐ శివానందం తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. తూప్రాన్ మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పల్లపు వడ్డె నర్సింహులు(48) రాతిపని చేస్తూ జీవిస్తున్నాడు. కొన్నిరోజులుగా ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నాడు. గురువారం సాయంత్రం 4 గంటలకు ఇంట్లో ఎవరికి చెప్పకుండా బయటకు వెళ్లిపోయాడు. కొంతసేపటికి సోదరుడికి ఫోన్ చేసి తన కూతురిని జాగ్రత్తగా చూసుకోడంటూ చెప్పి ఫోన్ పెట్టేశాడు. ఆ తరువాత కాల్ చేసినా లిఫ్ట్ చేయలేదు. వెతికినప్పటికీ ఆచూకీ లభించలేకపోవడంతో సోదరుడు అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివానందం తెలిపారు.

కూరగాయల హబ్.. ఏమాయే..!

వంటిమామిడి మార్కెట్ విస్తరణకు గ్రహణం

● ఆగమేఘాలపై భూసేకరణ.. తరువాత నిర్లక్ష్యం ● మూడేళ్లుగా ముందుకు సాగని పనులు

వంటిమామిడి కూరగాయల మార్కెట్ విస్తరణ పనులు అటకెక్కాయి. గతం ప్రభుత్వం దీన్ని కూరగాయల హబ్‌గా తీర్చిదిద్దేందుకు ఆగమేఘాల మీద భూసేకరణ చేసి ఆ తరువాత పట్టించుకోలేదు. మూడేళ్లుగా కూరగాయల హబ్ పనులు పడకేశాయి. మార్కెట్ విస్తరణతో మేలు జరుగుతుందని భావించిన రైతులకు నిరాశే మిగిలింది. ప్రస్తుతం ప్రభుత్వం మారడంతో కూరగాయల హబ్ ఏర్పాటుపై ముందడుగు వేస్తుందా? లేదా అన్న సందిగ్ధం రైతుల్లో నెలకొన్నది.


వంటిమామిడి మార్కెట్ కార్యాలయం

ములుగు, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి) : ఉమ్మడి మెదక్ జిల్లాలో రెండు దశాబ్దాల క్రితం అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం ములుగు మండలం వంటిమామిడి వద్ద కూరగాయల మార్కెట్‌ను ఏర్పాటు చేసింది. గజ్వేల్ మార్కెట్ నుంచి వేరుచేస్తూ నూతనంగా దీన్ని నిర్మించింది. దీంతో పరిసర గ్రామాల్లో కూరగాయల సాగు పెరిగిపోయింది. స్థానికులే కాకుండా, తదితర ప్రాంతాల నుంచి రైతులు కూరగాయలను వంటిమామిడి మార్కెట్‌కు తీసుకొస్తుండడంతో ఉమ్మడి జిల్లాలో పెద్ద మార్కెట్‌గా అవతరించింది. గజ్వేల్ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న గత సీఎం కేసీఆర్ హైదరాబాద్‌కు వెళ్తున్న క్రమంలో ఈ మార్కెట్‌ను ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. అక్కడి రద్దీని గమనించిన ఆయన వంటిమామిడి మార్కెట్‌ను మరింత విస్తరించి కూరగాయల హబ్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు అప్పట్లో కలెక్టర్, మార్కెటింగ్ శాఖ అధికారులను ఆదేశించారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆదేశాల మేరకు 56 ఎకరాల అసైన్డ్ భూమి సేకరించి మార్కెటింగ్‌శాఖకు అప్పగించారు. నిర్వాసితులకు ఎకరాకు రూ.8.50 లక్షలు, ప్లాట్ చొప్పున పరిహారం ఇచ్చేందుకు నిర్ణయించిన సర్కార్ కేవలం నగదు మాత్రమే అందజేసింది.

విస్తరిస్తే మరింత ఆదాయం..

ఈ కూరగాయల హబ్ ఏర్పాటుతో హైదరాబాద్‌తో పాటు పలు జిల్లాలు, పక్కనున్న మహరాష్ట్ర, కర్నాటక రాష్ట్రాలకు కూరగాయల ఎగుమతి చేసే అవకాశం ఉంటుందని అధికారులు రైతులకు భరోసా కల్పించారు. ఇప్పటికే కూరగాయల మార్కెట్‌లో 123 కాంటాలు ఏర్పాటు చేయడంతో నెలకు రూ.9 లక్షల ఆదాయంగా యేడాదికి రూ.1.08 కోట్ల ఆదాయం వస్తున్నది. ఇక హబ్ ఏర్పాటుతో మరింత ఆదాయం వస్తుందని అధికారులు చెబుతున్నారు. ఇక కొనుగోళ్లు బాగా జరిగి రైతులకూ మేలు జరగనున్నది. రీజినల్ రింగ్ రోడ్డుకు సమీపంలో కూరగాయల హబ్ ఏర్పాటయితే ఇతర రాష్ట్రాలు, ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లకు సులువుగా తక్కువ ధరకు అందజేయవచ్చని భావించారు. భూసేకరణ పూర్తయినా ఏర్పాటుపై శ్రద్ధ చూపకపోవడంతో పనులు పడకేశాయి. ప్రస్తుతం రాష్ట్రంలో ప్రభుత్వం మారిపోవడంతో వంటిమామిడిలో కూరగాయల హబ్ ఏర్పాటవుతుందా.. లేదా అన్న సందేహం స్థానికుల్లో నెలకొన్నది.


కూరగాయల హబ్‌కు సేకరించిన భూమి

ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకోవాలి..



వంటిమామిడిలో కూరగాయల హబ్ ఏర్పాటు చేస్తే రైతులకు మేలు జరుగుతుంది. హబ్‌తో మంచి ధర లభించడంతోపాటు, ఎక్కువ మొత్తంలో కొనుగోళ్ల, అమ్మకాలు జరుగుతాయి. ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకొని హబ్ ఏర్పాటు చేయాలి.

- బూరుగుపల్లి పోచయ్య

హబ్ ఏర్పాటుకు చొరవ తీసుకోవాలి



కూరగాయల హబ్ ఏర్పాటు చేసి వ్యాపారం పెంచాలి. భూసేకరణ చేసి హబ్ ఏర్పాటు చేయలేదు. ప్రస్తుత ప్రభుత్వం చొరవ తీసుకొని రైతులకు మేలు జరిగే విధంగా చూడాలి. హబ్ ఏర్పాటుతో పలువురికి ఉపాధి లభిస్తుంది.

- తీగుళ్ల కుమార్, కమిషన్ ఏజెంట్

మెదక్ చర్చి అభివృద్ధికి రూ.29.18 కోట్లు

● టూరిజం స్పాట్‌గా అక్కన్నపేట అటవీ ప్రాంతం

● ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

మెదక్ అర్బన్/రామాయంపేట, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): ఆసియా ఖండంలోనే రెండవ అతిపెద్ద చర్చిగా పేరొందిన మెదక్ సీఎస్ఐ మహా దేవాలయాభివృద్ధికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ నుంచి రూ.29.18 కోట్లు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే రోహిత్ తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని అవుసులపల్లిలో రూ.24 లక్షలతో నిర్మించిన అటవీ శాఖ వన సంరక్షణ నివాస గృహాలను ఆయన ప్రారంభించారు. అలాగే రామాయంపేట మండలం అక్కన్నపేట ఫారెస్ట్‌లో అర్బన్‌పార్క్ ఏర్పాటుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కన్నపేట జడ్పీహెచ్ఎస్ సందర్శించి సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రత్యేక నిధులతో చర్చి సుందరీకరణ చేపడుతామన్నారు. భక్తుల సౌకర్యార్థం రూ.24.50 కోట్లతో వసతి గృహాల నిర్మాణం, చర్చి పరిసరాల్లో రూ.2.55 కోట్లతో సీసీ రోడ్లు, తాగునీటి కోసం రూ.1.50 కోట్లు, రూ.45 లక్షలతో ఏసు క్రీస్తు విగ్రహం, రూ.18 లక్షలతో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. ఏడుపాయల వన దుర్గమాత, పోచారం అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు చెప్పారు. నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొండాసురేఖ, జిల్లా మంత్రి దామోదర రాజనరసింహకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మెదక్ అభయారణ్యం తోపాటుగా అక్కన్నపేట అటవీ ప్రాంతాన్ని టూరిజం స్పాట్‌గా తీర్చిదిద్దనున్నట్లు ప్రకటించారు. ఆయా కార్యక్రమాల్లో డీఎఫ్‌వో జోజి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, ఫారెస్ట్ రేంజర్ విద్యాసాగర్, టీపీసీసీ కార్యదర్శి సుప్రభాత్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు యుగంధర్, నాయకులు చింతల స్వామి, అల్లాడి వెంకటేష్, రవి, హనుమంతరావు, నాగులు తదితరులు పాల్గొన్నారు.


అటవీశాఖ వన సంరక్షణ నివాస గృహాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు

గీతం పూర్వ విద్యార్థికి అరుదైన గౌరవం

● ప్రపంచ సదస్సులో వక్తగా, న్యాయ నిర్ణేతగా అవకాశం

● గ్లోబల్ ఐకాన్ అవార్డుతో సత్కారం

పటాన్‌చెరు రూరల్, డిసెంబరు 12 : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ పూర్వ విద్యార్థి, ప్రస్తుతం అమెజాన్ రోబోటిక్స్‌లో సిస్టమ్స్ డెవలప్ మెంట్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న అనూజ్ సురావ్‌కు అరుదైన గౌరవం దక్కింది. ఈ నెల 6నుంచి 12వ తేదీ వరకు అమెరికా, కేంబ్రిడ్జ్‌లోని హార్వర్డ్ విశ్వ విద్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ పరిశోధనా సదస్సు (గ్లోబల్ రీసెర్చ్ కాన్ఫరెన్స్ 2024లో వక్తగా, న్యాయనిర్ణేతగా)లో పాల్గొన్నారు. బెంగళూరుకు చెందిన గ్లోబల్ ఎకనామిక్ ఫోరమ్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ హరికృష్ణ మారం నేతృత్వంలో జరిగిన ఈ సదస్సులో రోబోటిక్స్ క్లౌడ్ కంప్యూటింగ్, కృత్రిమ మేధ రంగాలకు అనూజ్ చేసిన సేవలను గుర్తిస్తూ 'గ్లోబల్ ఐకాన్ అవార్డు'తో సత్కరించారు. అమెరికా అంకుర సంస్థల నిపుణుడు, వక్త, మార్గదర్శి, వ్యవస్థాపకుడు బారన్ అలెక్స్టైరన్ చేతుల మీదుగా ఈ సత్కారాన్ని అందుకోవడం విశేషం. 'అడాప్టివ్ ఇంటర్ ఫేస్‌తో ఏడబ్ల్యూఎస్ క్లౌడ్, కృత్రిమ మేధ ఆధారిత ఆటోమేటెడ్ రోబోటిక్ సిస్టమ్‌పై అనూజ్ సంచలనాత్మక పరిశోధనా పత్రం సమర్పించారు. అంతేగాక తన పరిశోధనాంశాలను అక్కడ ప్రదర్శించడమే గాక, వినూత్న పరిశోధనా పత్రాల ఎంపికలో న్యాయ నిర్ణేతగా కూడా వ్యవహరించారు. అత్యాధునిక కృత్రిమ మేధస్సు, అడాప్టివ్ ఇంటర్ ఫేస్‌ల ఏకీకరణను ప్రస్ఫుటించేలా అనూజ్ అధునాతన రోబోటిక్ సిస్టమ్‌లను చూసేందుకు సదస్సుకు హాజరైన వారికి వీలుకల్పించారు. సంకల్ప్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా సామాజిక సేవ, అనాథలను ఆదుకోవడమే గాక, గీతం విద్యార్థిగా ప్రఖ్యాత ఐటీసీ సంస్థ నుంచి పర్యావరణ పరిరక్షణకు గాను నేషనల్ గ్రీన్ లీడర్ అవార్డును అనూజ్ అందుకున్నారు. ఆ తరువాత న్యూయార్క్ విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ లో ఎంఎస్ చేసి, అమెరికాలోనే స్థిరపడ్డారు. ప్రతిష్ఠాత్మక కార్యక్రమంలో గుర్తింపు తెచ్చుకున్న అనూజ్ గీతంలోని ఉన్నత విద్య, విలువల నాణ్యతకు నిదర్శనంగా నిలిచారు.


గ్లోబల్ ఐకాన్ అవార్డుతో అనూజ్ సురావ్

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురి మృతి

● తీవ్ర గాయాలతో చికిత్స పొందుతూ మృత్యువాత

● చేగుంట పట్టణంలో దంపతులను ఢీకొట్టిన డీసీఎం

● భర్త మృతి.. భార్యకు తీవ్ర గాయాలు

● జగదేవ్‌పూర్, మిరుదొడ్డిలో ఒక్కొక్కరు దుర్మరణం


పోచయ్య మృతదేహం

చేగుంట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ వ్యక్తి మృతిచెందాడు చేగుంట ఎస్ఐ చైతన్యకుమార్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం మాసాయిపేట మండలం కొప్పులపల్లి గ్రామానికి చెందిన గౌడి పోచయ్య(64) తన భార్య వజ్రమ్మతో కలిసి ద్విచక్రవాహనంపై గురువారం నార్సింగి ఆసుపత్రిలో ఉన్న బంధువులను పరామర్శించేందుకు వెళ్లారు. తిరిగి స్వగ్రామానికి వస్తుండగా.. చేగుంట పట్టణంలో వడియారం నుంచి చేగుంట వైపు వస్తున్న డీసీఎం బలం వారిని ఢీ కొనడంతో దంపతులకు తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రికి తరలించగా పోచయ్య చికిత్స పొందుతూ మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

లారీ ఢీకొని వ్యక్తి..

జగదేవ్‌పూర్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): లారీ ఢీ కొట్టడంతో గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. జగదేవ్‌పూర్ ఎస్ఐ చంద్రమోహన్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం గంధముల మధిర గ్రామం భీమరిగుడెంకు చెందిన పిట్టల వెంకటయ్య(50) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. పని నిమిత్తం జగదేవ్‌పూర్ మండల కేంద్రానికి వచ్చి తిరిగి వెళ్లి క్రమంలో జగదేవ్‌పూర్ గాంధీ విగ్రహం వద్ద రోడ్డు దాటుతుండగా భువనగిరి నుంచి గజ్వేల్ వైపు వెళ్తున్న లారీ బలంగా ఢీ కొట్టింది. తీవ్ర గాయాలైన వెంకటయ్యను గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

చికిత్స పొందుతూ యువకుడు..

మిరుదొడ్డి, డిసెంబరు12(ఆంధ్రజ్యోతి): రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్సపొందుతూ యువకుడు మృతిచెందిన సంఘటన మిరుదొడ్డిలో గురువారం చోటుచేసుకుంది. ఎస్ఐ పరశురాములు తెలిపిన వివరాల ప్రకారం.. మిరుదొడ్డి గ్రామానికి చెందిన కుమ్మరి రాజు(28) లింగుపల్లి వద్ద రెండు ద్విచక్రవాహనాలు ఢీకొన్న ఘటనలో తీవ్రంగా గాయపడ్డాడు. దీంతో అతడిని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా చికిత్సపొందుతూ మృతిచెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తును చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

కడుపునొప్పితో వృద్ధుడి ఆత్మహత్య


వివరాలు సేకరిస్తున్న పోలీసులు

గజ్వేల్ రూరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కడప నొప్పి భరించలేక వృద్ధుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గజ్వేల్ మండల పరిధిలోని కొడకండ్లలో గురువారం చోటుచేసుకుంది. కుకునూరుపల్లి ఎస్ఐ శ్రీనివాస్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన తిప్పారం పెంటయ్య(75) సంవత్సరం నుంచి కడుపు నొప్పితో బాధపడుతున్నాడు. బుధవారం రాత్రి కడుపునొప్పి అధికంగా రావడంతో భరించలేక తన పొలం వద్ద చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మహిళలపై దాడులను అరికట్టాలి : ఐద్వా



సెమినార్‌లో ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత

గజ్వేల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): మహిళలపై దాడులను అరికట్టాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆశాలత డిమాండ్ చేశారు. గజ్వేల్ పట్టణంలోని ఓ ప్రైవేటు కళాశాలలో గురువారం నిర్వహించిన సెమినార్‌లో ఆమె మాట్లాడుతూ మహిళలపై దాడులు, అత్యాచారాలు, గృహ హింస రోజురోజుకూ పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వీటిని నియంత్రించడంలో పాలకులు విఫలమవుతున్నారన్నారు. మోదీ ప్రభుత్వం మహిళల హక్కులను హరిస్తుందన్నారు. మనుధర్మ శాస్త్రం అమలు జరిపి మహిళలను వంటింటికి పరిమితం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. మహిళలపై దాడుల కేసులకు సంబంధించి ఫాస్ట్ ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి అత్తిని శారద, జిల్లా కమిటీ సభ్యులు సందబోయిన రాణి పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు అన్విత


అన్వితను అభినందిస్తున్న ప్రిన్సిపాల్, పీడీ

మద్దూరు, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న గుండె అన్విత జాతీయ స్థాయికి హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ అందె గణేష్ గురువారం తెలిపారు. గత నెలలో తుక్కుగూడలో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనపర్చినట్లు తెలిపారు. ఈ నెల 17 వరకు పంజాబ్ రాష్ట్రంలోని లుధియానాలో జరుగుతున్న జాతీయ స్థాయి పోటీలలో ఆమె పాల్గొంటుందన్నారు. అన్వితను ప్రిన్సిపాల్‌తో పాటు అధ్యాపక బృందం, పీడీ ప్రేమ్‌కుమార్ అభినందించారు.


రైతు కనుకయ్య ఏర్పాటు చేసిన చేపల చెరువు


చేపల చెరువు దగ్గర ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

వ్యవసాయం చేస్తూనే.. చేపల పెంపకం

● ఆదర్శం రైతు కనకయ్య

అక్కన్నపేట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండల కేంద్రానికి చెందిన కాశవేని కనకయ్యకు నాలుగున్నర ఎకరాల భూమి ఉంది. పలు రకాల పంటలు సాగు చేస్తూనే వినూత్నంగా ఆలోచించి చేపల పెంపకంపై దృష్టి సారించారు. నాలుగేళ్ల క్రితం 20 గుంటల భూమిలో చేపల చెరువును తవ్వించి జనగామ జిల్లాలోని స్టేషన్‌ఘన్‌పూర్ నుంచి 6వేల చేపపిల్లలు తీసుకువచ్చి వదిలాడు. బొచ్చ, రవ్వ, మెరిగే, గ్యాస్ కిట్, బంగారుతీగ, బొమ్మెలు పెంచుతున్నాడు. ఐదు నుంచి ఆరు నెలల్లో ఒక్కొక్క చేప కిలో నుంచి రెండున్నర కిలోల వరకు బరువు పెరుగుతుంది. చేపల పెంపకంలో కూలీల అవసరం ఎక్కువగా ఉండదు. తానొక్కడే ప్రతిరోజు ఉదయం, సాయంత్రం రెండు పూటలా చేపలకు ఆహారాన్ని అందిస్తాడు. చేపలు పట్టే సమయంలో మాత్రమే కూలీలు అవసరం పడతారు. చేపలకు ఆహారంగా తవుడు, గానుగ పిండి, సేంద్రియ ఎరువు వేస్తాడు. ప్రతి వారం రోజులకు ఒకసారి చెరువులో నుండి పాత నీరు తీసివేసి కొత్తనీరు నింపుతాడు. 7 నెలలకోసారి క్రాప్ వస్తుండగా.. ప్రతి క్రాపునకు రూ, 70 వేల నుంచి రూ, 80 వేల ఆదాయం వస్తుంది. చేపల చెరువుకు కాపలాగా సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేసుకొని సెల్‌ఫోన్‌కు అను సంధానం చేసుకున్నాడు. నాలుగు సంవత్సరాల నుంచి చేపల పెంపకంలో లాభాలు గడిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నాడు.

పోలింగ్ స్టేషన్లపై సమావేశాలు

వెల్దుర్తి/నారాయణఖేడ్ /జోగిపేట డిసెంబరు12(ఆంధ్రజ్యోతి) : వెల్దుర్తిలోని మండల పరిషత్ కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు విషయమై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఇక్కడ కొందరు మాత్రమే హాజరయ్యారు. ఖేడ్ మండల పరిషత్ సమావేశ మందిరంలో మండల స్థాయి రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించారు. వివిధ పార్టీల ప్రతినిధులు హాజరు కాగా వారి సూచనలు, సలహాలను ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి స్వీకరించారు. జోగిపేట ఎంపీడీవో రాజేశ్ తన కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులతో సమావేశమయ్యారు. పోలింగ్ స్టేషన్లకు సంబంధించి మార్పులు చేర్పులు అవసరమా అన్న విషయాలపై తమకు తెలియజేయాలని ఆయన సూచించారు.

మహాత్ముడి విగ్రహానికి.. చోటు దొరికేనా?

- పట్టణానికి ల్యాండ్‌మార్క్, ధర్నాలు, ఆందోళనలకు అదే వేదిక
- జాతీయ రహదారి విస్తరణలో జాతిపిత విగ్రహం తొలగింపు
- మున్సిపల్ కార్యాలయానికి తరలింపు
- ఎక్కడ నెలకొల్పుతారన్నది సందిగ్ధం

చేర్యాల, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): చేర్యాల పట్టణంలోని గాంధీ చౌక్ బోసిపోయింది. మూడు దశాబ్దాలకుపైగా పట్టణానికి ల్యాండ్‌మార్క్‌గా నిలిచి, రాజకీయ పార్టీలు, విద్యార్థి సంఘాల ఆందోళనలు, ధర్నాలు, నిరసనల వేదికగా నిలిచిన ప్రదేశం ప్రస్తుతం చిన్నబోయింది. అందుకు సూర్యాపేట- సిరిసిల్ల జాతీయరహదారి విస్తరణ పనులు కారణమవడంతో స్థానికులు ఉసూరుమంటున్నారు. జనగామ- సిద్దిపేట జాతీయ ప్రధాన రహదారిపై చేర్యాల పట్టణం నుంచి కడవేరుగు గ్రామానికి వెళ్లే మలుపువద్ద రోడ్డు పక్కన 1988లో ప్రగతియూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జాతిపిత గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. అది కాస్తా గాంధీ చౌక్‌గా ప్రాచుర్యం పొందింది. ఏటా జయంతి, వర్ధంతి కార్యక్రమాలు నిర్వహించేవారు.

పట్టణం విస్తరించడంతో..

అప్పట్లో ఆ ప్రదేశం పట్టణ శివారుగా ఉండటం, విగ్రహాన్ని నెలకొల్పిన అనంతరం గాంధీచౌక్ ప్రధాన చౌరస్తాగా నిలిచింది. రాజకీయ పార్టీలు, విద్యార్థులు ఎవరు ఆందోళన, నిరసన కార్యక్రమాలు చేపట్టాలన్నా టక్కున గాంధీచౌక్‌కు చేరుకునేవారు. కాలక్రమేణా చుట్టూ భవన నిర్మాణాలు విస్తరించడం, ప్రయాణికుల రద్దీ పెరిగింది. కొన్నాళ్లక్రితం చేర్యాల మున్సిపాలిటీగా మారడంతో గాంధీచౌక్‌ను జంక్షన్‌గా సుందరీకరించాలని నిర్ణయించి నిధులు కేటాయించారు. కానీ జనగామ నుంచి దుద్దెడ వరకు జాతీయ రహదారి విస్తరణ మంజూరు కావడంతో దాన్ని విరమించుకున్నారు.

తిరిగి ఎక్కడ ఏర్పాటు చేస్తారో?

కొన్నాళ్ల క్రితం జాతీయ రహదారి విస్తరణ పనులు చేపట్టడంతో గాంధీ విగ్రహం రోడ్డుమధ్యలోకి రావడంతో తప్పనిసరి తొలగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదేక్రమంలో కుడిచెరువులోకి వరదనీరు మళ్లించే కల్వర్టును ఎత్తుపెంచుతూ బ్రిడ్జి నిర్మాణం పనులు చేపట్టారు. దీంతో ఆవరణలోనే ఉన్న గాంధీ విగ్రహాన్ని గురువారం తొలగించి మున్సిపల్ కార్యాలయానికి తరలించారు. కానీ రహదారి విస్తరణ కారణంగా గాంధీ చౌక్ వద్ద అనువైన స్థలం లేకపోవడంతో తొలగించిన గాంధీవిగ్రహాన్ని ఎక్కడ నెలకొల్పుతారన్న విషయం తేల్చకపోవడంతో స్థానికులు విస్మయం వ్యక్తంచేస్తున్నారు. గతంలో రెండులేన్ల రహదారి పక్కన నెలకొల్పిన విగ్రహం పెద్దగా కనిపించినప్పటికీ, ప్రస్తుత విస్తరణతో సుందరీకరించాల్సిన పరిస్థితి నెలకొన్న క్రమంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారన్న విషయం చర్చనీయాశమైంది. కానీ రోడ్డు విస్తరణ పనుల కారణంగా కొన్నినెలలక్రితం పలుప్రదేశాలలోని స్వచ్ఛ టాయిలెట్లను తొలగించినప్పటికీ పునరుద్ధరణకు ఎలాంటిచర్యలు చేపట్టకుండా అంగడిబజారు ట్యాంకు ఆవరణలో నిల్వచేసిన మునిసిపల్ అధికారులు తమ కార్యాలయ ఆవరణలో తాత్కాలికంగాభద్రపరిచిన గాంధీ విగ్రహం విషయంలో ఎలాంటి చర్యలు తీసుకుంటారన్నది ఆసక్తికరంగా మారింది.



గాంధీ విగ్రహాన్ని తొలగిస్తున్న ఎక్స్‌కవేటర్

నాసిరకం మందులు అమ్మితే చర్యలు

- దుబ్బాక ఏడీఏ మల్లయ్య



దౌల్తాబాద్: గొడుగుపల్లిలో వరి కొయ్యలను కాల్చుతున్న రైతుతో మాట్లాడుతున్న దుబ్బాక ఏడీఏ మల్లయ్య

దౌల్తాబాద్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఫర్టిలైజర్ దుకాణాల్లో రైతులకు నాసిరకం మందులు, ఎరువులను విక్రయిస్తే చట్టపరంగా చర్యలు తప్పవని దుబ్బాక ఏడీఏ మల్లయ్య హెచ్చరించారు. మండల వ్యవసాయశాఖ అధికారి సాయి కిరణ్‌తో కలిసి గురువారం మండల కేంద్రంలోని ఓ ఫర్టిలైజర్ దుకాణంలో స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఏడీఏ మాట్లాడుతూ.. రైతులకు అవసరమైన సమయంలో ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు. అలాగే మండల పరిధిలోని గొడుగుపల్లిలో రైతు వరికొయ్యలను కాల్చడాన్ని గమనించి దీని వల్ల భూసారం తగ్గి, పర్యావరణ దెబ్బతింటుందని తెలిపారు.

నాణ్యమైన విత్తనాలు విక్రయించాలి

తొగుట, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): నాణ్యమైన విత్తనాలు విక్రయించకుంటే చర్యలు తప్పవని జిల్లా వ్యవసాయ అధికారి రాధిక హెచ్చరించారు. తొగుట, వెంకట్రావుపేటలోని ఫర్టిలైజర్ అండ్ సీడ్స్ దుకాణాలను గురువారం ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎరువులను విధిగా ఈపాస్ మిషన్ ద్వారానే విక్రయించాలని సూచించారు. ఎరువులు, విత్తనాలను బ్లాక్ మార్కెట్ చేయాలని చూస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆమెవెంట మండల వ్యవసాయ అధికారి మోహన్ ఉన్నారు.

ఆయిల్‌పామ్ సాగుకు ముందుకు రావాలి

గజ్వేల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఆయిల్‌పామ్ సాగుకు రైతులు ముందుకు రావాలని గజ్వేల్ వ్యవసాయశాఖ ఏడీ బాబునాయక్ పిలుపునిచ్చారు. గజ్వేల్ మండల పరిధిలోని అహ్మదీపూర్‌లో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు ఆయిల్‌పామ్ జిల్లా అధికారి అనిల్‌కుమార్‌తో కలసి గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ఆయిల్ పామ్ సాగుపై ఆసక్తి ఉన్న రైతులు స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారి, మండల వ్యవసాయాధికారిని సంప్రదించాలన్నారు. ఆయనవెంట వ్యవసాయాధికారి గుండు నాగరాజు, ఏఈవోలు అనూష, గణేశ్ తదితరులున్నారు.

- కోహెడ: మండల కేంద్రంలోని రైతు మండల వెంకట్‌రెడ్డి ఆయిల్‌పామ్ తోటను రైతులతో కలిసి మండల వ్యవసాయ అధికారి సతీష్, ఉద్యానవన అధికారి బాలాజీ సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆయిల్ పామ్ పంటకి ప్రపంచ వ్యాప్తంగా డిమాండ్ ఉందని, రోజు రోజుకి పంట గెలలకి ధర పెరుగుతుందని వివరించారు. అందువల్ల ఆయిల పామ్ సాగు రైతులకు మంచి లాభాలు వస్తున్నాయని చెప్పారు. వారివెంట వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీధర్‌రెడ్డి, శివ, రాకేష్, మహిపాల్ రెడ్డి, ఆయిల్ ఫెడ్ క్షేత్ర అధికారులు రాము, యేసుమని, మండల రాంరెడ్డి, బాలకిషన్, చంద్రారెడ్డి, సంతోష్ రెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పొన్నాల ఒదయ్య, ముంజ రాజేందర్ తదితరులు ఉన్నారు.



గజ్వేల్: అహ్మదీపూర్‌లో ఆయిల్‌పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏడీ బాబునాయక్

ఎస్సీ, ఎస్టీలకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించండి

- మాజీ మంత్రి హరీశ్‌రావును కోరిన డీబీఎఫ్ నాయకులు



బాలమల్లు కుటుంబసభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

గజ్వేల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీలకు ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై అసెంబ్లీలో చర్చించాలని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్దలింగన్నగారి శంకర్ మాజీ మంత్రి హరీశ్‌రావును కోరారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో గురువారం కలిసిన ఆయన చేవెళ్ల డిక్లరేషన్ పేరుతో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలమైందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా ఇప్పటివరకు ఏ హామీని అమలు చేయలేదని ఆరోపించారు. ఆయనవెంట నాయకులు ఆస యాదగిరి ఉన్నారు.

మృతుల కుటుంబసభ్యులకు పరామర్శ

చిన్నకోడూరు, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని పెద్దకోడూరు గ్రామానికి చెందిన కానిస్టేబుల్ వర్కోలు పరంధాములు(43), నక్క పరమేశ్వర్ (60) ఇటీవల రోడ్డు ప్రమాదాల్లో, అదేవిధంగా సలేంద్రి గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కొత్త బాలమల్లు (85) అనారోగ్యంతో ఇటీవల మృతి చెందారు. గురువారం సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయనవెంట బీఆర్‌ఎస్ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణశర్మ, మండలాధ్యక్షుడు శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ పాపయ్య, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

జిల్లాకు పూర్తిస్థాయి ఎస్సీ కార్పొరేషన్ ఈడీని నియమించాలి: మద్దెల స్వామి

దౌల్తాబాద్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సిద్దిపేట జిల్లాకు పూర్తిస్థాయి ఎస్సీ కార్పొరేషన్ ఈడీని నియమించాలని దౌల్తాబాద్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు మద్దెల స్వామి రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతంను కోరారు. కాంగ్రెస్ దౌల్తాబాద్ మండల ఉపాధ్యక్షుడు మద్దల స్వామి ఆధ్వర్యంలో గురువారం హైదరాబాద్‌లోని మాసబ్‌ట్యాంక్‌లో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సిద్దిపేట జిల్లాకు పూర్తిస్థాయి ఎస్సీ కార్పొరేషన్ ఈడీని నియమిస్తామని రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతం సానుకూలంగా స్పందించారన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కాశ బోయిన భాస్కర్, కాంగ్రెస్ జిల్లా యూత్ విభాగం ఉపాధ్యక్షుడు చిందం శశికాంత్, తదితరులు పాల్గొన్నారు.

మరో పోరాటానికి సిద్ధం కావాలి: కోళ్ల శివ

సిద్దిపేట కలెక్టరేట్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం మాదిగ ఉప కులాలు మరో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిస్తున్నామని ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ పేర్కొన్నారు. సిద్దిపేట జిల్లా ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం ప్రెస్‌క్లబ్‌లో జిల్లా అధ్యక్షుడు కృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ ప్రధాన కార్యదర్శి కోళ్ల శివ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే వర్గీకరణను అమలు చేసే విధంగా కృషి చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ముఖ్య నాయకులు పాల్గొన్నారు

'పార్టీలకతీతంగా సహకరించాలి'

మిరుదొడ్డి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): సమాజహితం కోసం చేసే కార్యక్రమాలకు పార్టీలకతీతంగా సహకరించాలని యాంటీడ్రగ్స్ యూత్‌ఫోర్స్ ఆర్గనైజర్ తోటకమలాకర్‌రెడ్డి అన్నారు. మండలంలోని ధర్మారంలో నేడు నిర్వహించే రన్‌ఫర్ యాంటీడ్రగ్స్ కార్యక్రమంలో పాల్గొనే యువతకు గురువారం టీషర్ట్స్ అందజేశారు. కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు బాలరాజు, శ్రీనివాస్, లింగం, పరుశరాములు, యాదగిరి, కనకారెడ్డి, ఐలయ్య, కొండల్‌రెడ్డి తదితరులున్నారు.

అంగన్‌వాడీలో చిన్నారులకు అన్నప్రాసన



అన్నప్రాసనలో చిన్నారులు, చిన్నారుల తల్లులు

మర్కుక్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని చేబర్తి అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం చిన్నారులకు అంగన్‌వాడీ టీచర్లు రాణి, స్వప్న ఆధ్వర్యంలో అన్నప్రాసన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. చిన్నారులకు బాలామృతం ఎంతగానో పనిచేస్తుందని, తప్పకుండా తల్లులు పిల్లలకు బాలామృతం అందించాలని సూచించారు. అంగన్‌వాడీ సేవలను బాలింతలు, గర్భవతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ ప్రవిత, ఏఎన్‌ఎం బిబిపాషా, ఆశాకార్యకర్తలు లత, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బేగంపేట ఎస్ఐగా మహిపాల్‌రెడ్డి



సీపీకి మొక్కను అందజేస్తున్న ఎస్ఐ

గజ్వేల్, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): గజ్వేల్ మండల పరిధిలోని మక్తమాసాన్‌పల్లిలోని బేగంపేట ఎస్ఐగా డి. మహిపాల్‌రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిద్దిపేట పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధను మర్యాదపూర్వకంగా కలసి పూలమొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సీపీ ఎస్ఐను అభినందించి, శాంతిభద్రతలకు పెద్దపీట వేయాలని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.

పాఠాలు చెబుతున్న ఎంఈవోలు

- విద్యార్థులు నష్టపోకుండా చర్యలు
- మూడు రోజులుగా సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మెబాట

కొండపాక, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): కనీస వేతనం అమలు చేయాలని, ఉద్యోగాలను రెగ్యులర్ చేయాలని తదితర డిమాండ్లతో సమగ్ర శిక్షా ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. దీంతో కేజీబీవీలో విద్యార్థులకు బోధన సాగడం లేదు. ఎంఈవో శ్రీనివాస్‌రెడ్డి రెండు రోజుల నుంచి విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలను బోధిస్తున్నారు. విద్యార్థులు నష్టపోకుండా ఉండేందుకు పలు చర్యలు తీసుకుంటున్నట్టు ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



కలెక్టరేట్ ఎదుట సమ్మెలో పాల్గొన్న కొండపాక సమగ్ర శిక్షా ఉద్యోగులు

- రాయపోల్: కేజీబీవీల్లో పనిచేస్తున్న సీఆర్‌టీ (కాంట్రాక్ట్ రెసిడెంట్ టీచర్స్) సిబ్బంది మూడు రోజులుగా సమ్మె చేస్తున్న విషయం తెలిసిందే. దీంతో రాయపోల్ కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో అధికారిక సిబ్బంది లేకుండా పోయారు. మూడు రోజులుగా విద్యాబోధన కుంటుపడింది. ఈ పాఠశాలలో 192 మంది విద్యార్థులు ఉన్నారు.



రాయపోల్ కేజీబీవీలో విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో సత్యనారాయణరెడ్డి

సర్దుబాటు చేస్తున్నాం

కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో సిబ్బంది సమ్మెలో ఉండటంతో పాఠశాల నిర్వహణకు, విద్యాబోధనకు అంతరాయం కలగకుండా చర్యలు తీసుకుంటామని ఎంఈవో సత్యనారాయణరెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల నుంచి ఇద్దరు ఉపాధ్యాయులను తాత్కాలికంగా సర్దుబాటు చేస్తున్నామన్నారు. ఈ నెల 13 నుంచి వారు విధులు నిర్వహిస్తారని, ప్రస్తుతం కేజీబీవీ పర్యవేక్షణ బాధ్యతలను తాను చూస్తున్నట్లు వెల్లడించారు.

ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో నిర్లక్ష్యం వద్దు

- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత

హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఇందిరమ్మ ఇళ్ల సర్వేలో నిర్లక్ష్యం చేయవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత వార్డు ఆఫీసర్లకు సూచించారు. హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఇందిరమ్మ కమిటీ సభ్యుల సమావేశంలో ఆమె మాట్లాడారు. హుస్నాబాద్ పట్టణంలో ఇందిరమ్మ ఇళ్లు కావాలని ప్రజా పాలనలో 4542 మంది దరఖాస్తు చేసుకున్నారని తెలిపారు. దీనికి 26 మంది వార్డు ఆఫీసర్లను నియమించామని, వారు ఇంటింటికి వెళ్లి సర్వే చేసి అర్హులైన వారిని గుర్తిస్తారన్నారు. పారిశుధ్య కార్మికులకు సిద్దిపేట మమత కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమాల్లో కమిషనర్ మల్లికార్జున్, వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, కౌన్సిలర్లు కొంకటి నళినిదేవి, రమాదేవి, కోమటి స్వర్ణలత, పెరుక భాగ్యరెడ్డి, చిత్తారి పద్మ, గోవిందు రవి, దొడ్డి శ్రీనివాస్, సరోజన, రత్నమాల, వల్లపు రాజు, హరీశ్, అయిలేని శంకర్‌రెడ్డి, ఆయూబ్, లలిత తదితరులున్నారు.

'భగవద్గీత పారాయణంతో సకల శుభాలు'



భగవద్గీత పారాయణంలో పూజలు చేస్తున్న పీఠాధిపతి

మిరుదొడ్డి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): భగవద్గీత పారాయణంతో సకల శుభాలు కలుగుతాయని తొగుట రాంపూర్ పీఠాధిపతి మాధవనందాసరస్వతిస్వామి అన్నారు. మిరుదొడ్డిలోని ఇరుకుల లక్ష్మన్ ఆధ్వర్యంలో గీతా జయంతిని పురస్కరించుకుని గురువారం వివిధ పూజాకార్యక్రమాలను నిర్వహించారు. భగవద్గీత పారాయణంలో భాగంగా శ్రీకృష్ణభగవానుడికి 108కిలోల పంచదారతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పండితులు రాజపున్నయ్యశర్మ, రమేష్‌శర్మ, లక్ష్మయ్య, శ్రీసదానంద స్వామి శిష్యబృందం సభ్యులు తదితరులున్నారు.

ఓటరు జాబితాపై.. వివిధ పార్టీల నాయకులతో సమావేశం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో కిష్టయ్య

కోహెడ, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): గ్రామీణ ఓటరు జాబితాపై వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కోహెడ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కిష్టయ్య, ఎంపీవో శోభ ఆధ్వర్యంలో గురువారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ పంచాయతీ వార్డు సభ్యుల తుది జాబితా ఓటర్ లిస్టు పత్రాలను వివిధ పార్టీల ప్రతినిధులకు అందజేశారు. 27 గ్రామ పంచాయతీల్లో 244 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. మండలంలో 37,644 మంది ఓటర్లు ఉన్నారని, ఇందులో 18,599 పురుషులు, 19044 మంది మహిళలు, ట్రాన్స్‌జెండర్ ఒకరు ఉన్నారని వారు తెలిపారు. ఈ సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పెరుగు నరేందర్‌రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి వేల్పుల వెంకటస్వామి, సీపీఐ మండల కార్యదర్శి ముంజ గోపిగౌడ్, బీఎస్పీ మండల అధ్యక్షుడు వేల్పుల మహేష్, వివిధ పార్టీల నాయకులు నర్సయ్య, నాగరాజు, కుమారస్వామి, లక్ష్మణ్, సత్తిరెడ్డి ఉన్నారు.

డ్రంకెన్ డ్రైవ్‌లో 17 మందికి జరిమానా

సిద్దిపేట క్రైం, డిసెంబరు 12(ఆంధ్రజ్యోతి): సిద్దిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్‌కుమార్ తన సిబ్బందితో కలసి కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో పలు చోట్ల వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ క్రమంలో 17 మంది మద్యం సేవించి పట్టుబడ్డారు. వారిని గురువారం సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు ఎదుట హాజరుపరచగా విచారణ చేసి 17 మందికి రూ.21,500 జరిమానా విధించారు.

నత్తనడకన హైవే పనులు

- బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి మల్లికార్జున్

హుస్నాబాద్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ పట్టణంలో నేషనల్ హైవే పనులు నత్తనడకన సాగుతుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బీఆర్‌ఎస్ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మలికార్జున్‌రెడ్డి ఆరోపించారు. హుస్నాబాద్‌లో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పట్టణంలో పనులు ప్రారంభించి మూడు నెలలు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తి కాలేదని, రోడ్డుపై ఉన్న గుంతలు పూడ్చకపోవడంతో ప్రమాదాల బారిన పడుతున్నారన్నారు.

'ఈ నెల 15న ప్రజా మహాసభ'

మిరుదొడ్డి, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): ఈనెల 15న సిద్దిపేటలో నిర్వహించే ప్రజామహాసభ గద్దర్ పుస్తకావిష్కరణ పోస్టర్‌ను గురువారం అక్బర్‌పేట-భూంపల్లి మండల కేంద్రంలో డీబీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు భీంశేఖర్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ నెల 15న విపంచి కళానిలయంలో నిర్వహించే ప్రజామహాసభకు ప్రజలు భారీగా తరలిరావాలన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

మర్కుక్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): మండలంలోని అంగడికిష్టాపూర్ ప్రాథమికోన్నత పాఠశాలను గురువారం మండల విద్యాధికారి వెంకట్‌రాములు సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాల పరిసరాలు, తరగతి గదుల్లో గదులను పరిశీలించి విద్యార్థులను పలు ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ నెల 9, 10 తేదీల్లో మెగా అపార్ దివస్‌గా జరపాలని, దీనిపైన తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలకిషన్, ఉపాధ్యాయులు సంతోషిమాత, హారిక, చిన్నికృష్ణ తదితరులు ఉన్నారు.



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎంఈవో

విద్యార్థులకు చేతిరాతపై శిక్షణ



చేతిరాత పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎజాజ్

దుబ్బాక, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులకు అందమైన చేతిరాతను అలవరిచేందుకు చేతిరాత ప్రత్యేక నిపుణుడు ఎజాజ్ అహ్మద్ నేతృత్వంలో గురువారం దుబ్బాక మండలం రామేశ్వరంపల్లి జడ్పీ హైస్కూల్ విద్యార్థులకు చేతిరాత శిక్షణ పుస్తకాలను పంపిణీ చేశారు. పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు కురాకుల శ్రీనివాస్ సొంత డబ్బులతో పుస్తకాలను పంపిణి చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

సిద్దిపేట రూరల్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎంపీడీవో శ్రీరాములు అన్నారు. నారాయణరావుపేట మండల కేంద్రంలో సీఎం కప్ క్రీడలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంఈవో గౌరీమోహన్, మండల పంచాయితీ అధికారి శ్రీనివాస్‌రావు, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

- రాయపోల్: మండలస్థాయి సీఎం కప్ క్రీడలు గురువారం ప్రారంభమయ్యాయి. వాలీబాల్, కబడ్డీ, కోకో తదితర క్రీడల్లో 12 గ్రామాల నుంచి 30 జట్లు పాల్గొంటున్నాయి. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లాస్థాయికి ఎంపిక చేయనున్నట్లు అధికారులు తెలిపారు. క్రీడల ప్రారంభోత్సవంలో మండల ప్రత్యేకాధికారి బాబూనాయక్, ఎంపీడీవో బాలయ్య, తహసీల్దార్ దివ్య, ఎంఈవో సత్యనారాయణరెడ్డి, ఎంపీవో శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నాగరాజు, పంచాయతీ కార్యదర్శులు, వ్యాయామ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సిద్దిపేట రూరల్: క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీడీవో శ్రీరాములు

ముగిసిన సీఎం కప్ క్రీడా పోటీలు

హుస్నాబాద్ టౌన్, డిసెంబరు 12 (ఆంధ్రజ్యోతి): హుస్నాబాద్ పట్టణంలోని మినీ స్టేడియంలో రెండు రోజులుగా నిర్వహిస్తున్న సీఎం కప్ మండలస్థాయి క్రీడా పోటీలు ముగిశాయి. గెలుపొందిన జట్లకు ఎస్ఐ తోట మహేశ్ బహుమతులను అందజేశారు. ఇందులో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి ఆర్ శ్రీనివాస్, ఎం కృష్ణ, ఆరిఫ్, పీడీ సత్యనారాయణరెడ్డి తదితరులున్నారు.

- తొగుట: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మూడు రోజులపాటు నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలు ముగిశాయి. ప్రతిభ కనబరిచిన జట్లుకు ఎంఈవో నర్సయ్య, తహసీల్దార్ శ్రీకాంత్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఉపేందర్‌లతో కలిసి ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి జ్ఞాపికలను అందజేశారు. కార్యక్రమంలో ఆర్ఐ అశోక్ రాజ్, వ్యాయామ ఉపాధ్యాయులు మురళీధర్, భాస్కర్, కనకయ్య పాల్గొన్నారు.

తగ్గేదేలే..

5వ పేజీ తరువాయి..

అంచనా వేస్తున్నారు. ఈ సవరణ ప్రక్రియను చివరి ఇంటి వరకు కొనసాగించనున్నట్లు అధికారులు వెల్లడిస్తున్నారు.

పట్టణ అభివృద్ధికి సహకరించాలి



ఇటీవల పట్టణ పర్యటనలో భాగంగా రెవెన్యూ అధికారులతో కలిసి ఓ బిల్డింగ్ యజమానులు చెల్లిస్తున్న ఆస్తిపన్నుపై ఆరా తీయగా అవాక్కయ్యాను. వందలాది గజాల్లో నిర్మాణాలు చేపట్టి తక్కువ మొత్తంలో ఆస్తి పన్ను చెల్లిస్తూ రూ.లక్షల్లో మున్సిపల్ ఆదాయానికి తూట్లు పొడుస్తున్నట్లు గుర్తించాను. అలాంటి నిర్మాణాలు ఎన్ని ఉన్నాయని ప్రతి రోజూ ఫీల్డ్ మీదకు వెళ్లి ఇప్పటివరకు దాదాపు 246 భవనాలు, షాపింగ్ కాంప్లెక్స్‌లను ఆస్తిపన్ను సవరించాను. గతంలో రూ.15 కోట్లకు పైగా ఉండగా, సవరించిన వాటితో రూ. 17 కోట్లకు చేరుకుంది. పట్టణవాసులు ప్రతి ఒక్కరూ సహకరించి ఆస్తిపన్ను సవరించుకొని మున్సిపల్, పట్టణ అభివృద్ధికి సహకరించాలి.

- ఆశ్రిత్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, సిద్దిపేట